క్లుప్తంగా

కేంద్ర బలగాలకు వసతి ఏర్పాట్లు



వసతి ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్

తిరుపతి క్రైమ్: సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే కేంద్ర సాయుధ బలగాలకు ఎస్వీయూ హెచ్ బ్లాక్‌లో కల్పిస్తున్న వసతి ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ పరిశీలించారు. ఎన్నికలు ముగిసే వరకు సాయుధ బలగాలకు వసతి ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు.

పరీక్షల విధుల్లో మినహాయింపు ఇవ్వాలి

తిరుపతి ఎడ్యుకేషన్: రానున్న పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణా విధుల్లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం డీఈఓ డాక్టర్ వి.శేఖర్‌ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రమేష్‌బాబు, ఎ.జగన్నాథం మాట్లాడుతూ ఉపాధ్యాయుల్లో పలువురు దీర్ఘకాలిక వ్యాధులు, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులకు చికిత్స తీసుకుంటున్నారని, ఇలాంటి వారికి పరీక్షల విధులతోపాటు రానున్న ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, ధనుంజయ నాయుడు, జిల్లా నాయకులు కటారి మోహన్, రేణుకాదేవి, శారదమ్మ, దేవేంద్ర, హరికృష్ణ, గుమ్మడి మురళి తదితరులు పాల్గొన్నారు.

అరుణకుమారికి డాక్టరేట్



డీఆర్ అరుణకుమారి

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం విద్యార్థిని డీఆర్ అరుణకుమారి డాక్టరేట్ పట్టా పొందారు. ఆమె ప్రొఫెసర్ వై.ఇందిరా ముజీబ్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ డెవలప్‌మెంట్ ఆఫ్ బ్రెయిన్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ ఆఫ్ సెలెక్టెడ్ సీఎన్ఎస్ డ్రగ్స్ అనే అంశంపై పరిశోధనా పత్రాలు సమర్పించింది.

ఎస్వీయూ అభివృద్ధే ధ్యేయం

తిరుపతి సిటీ: ఎస్వీయూ అభివృద్ధే లక్ష్యంగా పలు అంశాలపై పాలక మండలి నిర్ణయాలు తీసుకున్నట్లు రిజిస్ట్రార్ మహ్మద్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం వర్సిటీ వీసీ చాంబర్‌లో వీసీ శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలక మండలి సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు వెల్లడించారు. సమావేశంలో అమరావతి నుంచి ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఉన్నత విద్యాశాఖ, ఆర్థిక శాఖ ముఖ్య అధికారు లు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. పాలకమండలి సభ్యులు సుగుణమ్మ, డాక్టర్ సురేంద్రనాథ్‌రెడ్డి, సుమకిరణ్, మంజుల, మొహినుద్దీన్ బాషా, డాక్టర్ సుధారాణి, పద్మనాభం, నారాయణబాబు, జ్యోతి పాల్గొన్నారు.

పాలకమండలి నిర్ణయాలు

- 53 మంది బోధన సిబ్బందికి ప్రొఫెసర్లుగా, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి.
- బోధనేతర సిబ్బంది వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ ఆమోదం.
- నూతన భవన నిర్మాణాలు, మరమ్మతులు, ఇంజినీరింగ్ పనులకు ఆమోదం.
- వర్సిటీలో విద్యార్థుల భవిష్యత్ కోసం సరికొత్త కోర్సులకు పాలకమండలి ఆమోదం.
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వర్సిటీ ఆధ్వర్యంలో గోల్డ్‌మెడల్.

జీవకోనకు మరో మణిహారం



సత్యనారాయణపురం హైస్కూల్ నుంచి జీవకోన జీవలింగేశ్వరస్వామి ఆలయం వరకు సెంట్రల్ లైట్స్‌తో నిర్మించిన 60 అడుగుల రోడ్డు



సత్యనారాయణపురం సర్కిల్ నుంచి తిరుమల బైపాస్‌రోడ్డులోని మున్సిపల్ పార్క్ వరకు నిర్మిస్తున్న 40 అడుగుల రోడ్డు

- రూ.5 కోట్లతో జీవకోన, సత్యనారాయణపురం రోడ్ల నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- భూమన అభినయ్‌రెడ్డి కృషి అభినందనీయమని కితాబు

తిరుపతి మంగళం : తిరుపతి నగరంలో కొత్తగా నిర్మించిన 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, శ్రీనివాస సేతు ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రధాన కూడళ్ల సుందరీకరణ తిరుపతి నగరానికే మణిహారంలా నిలిచాయి. నగరంలోని ప్రతి కాలనీలోని వీధులను సైతం సీసీరోడ్లుగా మార్చేశారు. తిరుపతి నగర శివారు ప్రాంతమైన జీవకోనకు సత్యనారాయణపురం హైస్కూల్ నుంచి శ్రీజీవ లింగేశ్వరస్వామి ఆలయం వరకు రూ.3.50 కోట్లతో 60 అడుగుల డబుల్ రోడ్డు నిర్మించి సెంట్రల్ లైట్స్ ఏర్పాటు చేశారు. దీంతో జీవకోన కొత్త శోభను సంతరించుకుంది. దానికి తోడు సత్యనారాయణపురం నుంచి తిరుమల బైపాస్ రోడ్డులోని మున్సిపల్ పార్క్ వరకు రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న 40 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు జీవకోనకు మరో మణిహారం కానుంది. జీవకోనలో నిర్మిస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్లు, సీసీరోడ్ల రహదారులు జీవకోన రూపురేఖలే మార్చేస్తున్నాయి. అభివృద్ధిని చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతిని ఇంతగా అభివృద్ధి చేయడానికి కంకణబద్ధులై రాత్రింబవళ్లు శ్రమిస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డికి రుణపడి ఉంటామని జీవకోన ప్రజలు చెబుతున్నారు.

చాలా సంతోషంగా ఉంది



ఒకప్పుడు జీవకోనలో కాపురం ఉంటున్నామంటే స్లమ్ ఏరియా అని చులకనగా చూసేవారు. రాళ్లు తేలిన రోడ్లు, ఇళ్ల ముందు మురుగు కాలువలు దర్శనమిచ్చేవి. తిరుపతి ఎమ్మెల్యేగా భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్‌గా భూమన అభినయ్‌రెడ్డి వచ్చాక జీవకోన రూపురేఖలను మార్చేశారు. ఇంతలా అభివృద్ధికి కృషి చేస్తున్న భూమన అభినయ్‌రెడ్డికి రుణపడి ఉంటాం. **- ఎస్.మునెమ్మ, అరుణోదయనగర్, జీవకోన**

జీవకోనకు జీవం పోశారు...



అభివృద్ధికి నోచుకోక జీవం లేకుండా ఉన్న జీవకోనలో సీసీరోడ్లు, రోడ్లు ఏర్పాటుచేసి జీవం పోశారు. గతంలో రోడ్లు రాళ్లతో నిండి పనులకు వెళ్లాలంటే ఇబ్బంది పడేవాళ్లం. ఇప్పుడు భూమన అభినయ్‌రెడ్డి వల్ల రోడ్లు బాగుపడడంతోపాటు ట్రాఫిక్ సమస్య కూడా తగ్గింది. తిరుపతి నగర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డికి రుణపడి ఉంటాం. **- వెంకటపతి, శివజ్యోతినగర్, జీవకోన**

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- రేపే వెంకన్న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
- మార్చి 8వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు



విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా ఆలయ గోపురం, పుష్కరిణి

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు టీటీడీ అధికారులు ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోజు ఉదయం, రాత్రి తొమ్మిది రోజుల పాటు స్వామివారు వివిధ వాహనాలపై భక్తులను దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు, ప్రత్యేక క్యూలైన్లను సైతం అధికారులు ఏర్పాటు చేశారు. అలంకార మండపం, నాలుగు మాడవీధులలో రంగవల్లులను తీర్చిదిద్దారు.

ఆకట్టుకుంటున్న విద్యుత్ కటౌట్లు

శ్రీకల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్వామి, అమ్మవారి చిత్రాలు, స్వామివారి దశావతారం, శంఖుచక్ర నామాల విద్యుత్ కటౌట్లు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మార్చి 8వ తేదీన ఉదయం నిర్వహించే చక్రస్నాన ఘట్టం కోసం శ్రీవారి పుష్కరిణిని సిద్ధం చేశారు. దేశ విదేశాల నుంచి తీసుకొచ్చిన వివిధ రకాల పుష్పాలను స్వామివారి ఆలయంలో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

వాహన సేవల వివరాలు

29వ తేదీన ఉదయం – ధ్వజారోహణం, రాత్రి పెద్ద శేష వాహనం, మార్చి 1వ తేదీన ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం, 2న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం, 3న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 4న ఉదయం పల్లకీ ఉత్సవం(మోహినీ అవతారం), రాత్రి – గరుడ వాహనం, 5న ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం స్వర్ణరథం, రాత్రి గజ వాహనం, 6న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 7న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 8న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ప్రతి రోజు ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించనున్నారు.



బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రవేశ మార్గంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు



శ్రీకల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ అధికారులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యుత్ కటౌట్లు

మా బతుకులు మార్చారయ్యా...



టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి కృతజ్ఞతలతో సత్కరిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి రుణపడి ఉంటాంమంటున్న కార్మిక ఉద్యోగులు



తిరుపతి మంగళం: సాక్షాత్తు శ్రీవారి సన్నిధిలో ఉద్యోగాలు కల్పించిన దేవుడు శ్రీకలియుగ వేంకటేశ్వరస్వామి అయితే తమకు అత్యధికంగా జీతాలు పెంచి, జీవితాల్లో వెలుగులు నింపిన దైవసమానుడు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డేనంటూ టీటీడీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆయనకు పాదాభివందనం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నిర్వహించిన టీటీడీ బోర్డు సమావేశంలో వేలాదిమంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి వారు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని కలిసి దుశ్శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టీటీడీ ధార్మిక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు మంచి చేయడానికే శ్రీవేంకటేశ్వరస్వామి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు టీటీడీ చైర్మన్‌గా మరో అవకాశం కల్పించారన్నారు. టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాలు, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టీచింగ్ తదితర వేలాది మందికి అనుకున్నదానికన్నా మించి జీతాలు పెంచడం మీకే సాధ్యమైందన్నా అంటూ కార్మిక ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. గత 20ఏళ్లల్లో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా తిరుపతిని అత్యంత సుందరంగా అభివృద్ధి చేసి చూపిన యువ నాయకుడు భూమన అభినయ్‌రెడ్డి అని టీటీడీ ఉద్యోగ, కార్మికులు కొనియాడారు. ఇలాంటి నాయకులకు మద్దతుగా ఉండి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

జాబ్ మేళాలో 65 మందికి ఉద్యోగాలు

తిరుపతి సిటీ: బాలాజీ కాలనీలోని ఎస్వీసీసీ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన జాబ్‌మేళాలో 117మంది అభ్యర్థులు పాల్గొనగా 65మంది ఉద్యోగాలు పొందారని ప్రిన్సిపల్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాకు నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారని తెలిపారు. ప్రతి నెలా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే జాబ్‌మేళాను జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జాబ్‌మేళాలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్.లోకనాథం పాల్గొని ఉద్యోగాలు సాధించిన యువతను అభినందించారు.

పబ్లిక్ నోటీసు

... W.P.No.6712/2018 ...

షెడ్యూలు

ఇట్లు: కె.చక్రవర్తి, ఎ.ముషీలన్, న్యాయవాదులు
డోర్‌నెం.20-7-48/డి/101, ప్లాట్‌నెం.302, థర్డ్‌ఫ్లోర్, ఓం అపార్ట్‌మెంట్, డి.బి.ఆర్.హాస్పిటల్ రోడ్, కొర్లగుంట, తిరుపతి. Mob: 9885655322, 8341585858

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాస్కులు ధరించిన చిన్నారులతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు

- చెవిరెడ్డి ఆదరణ ఎన్నటికీ మరువలేం..
- గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి తెలిపిన మహిళలు

చంద్రగిరి: 'మా జగనన్న పాలనలో మా ఇంటికే సంక్షేమ పథకాలు తెచ్చి ఇచ్చారు, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆదరణ మేము ఎన్నటికీ మరచి పోము, మాకు ఇంటికే పెన్షన్లు తెచ్చి ఇస్తున్నారు, కరోనాలో చెవిరెడ్డి మా ప్రాణాలు కాపాడారు' అంటూ దోర్నకంబాల పంచాయితీ నాగలచెరువు గ్రామస్తులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలియజేశారు. చంద్రగిరి మండలం దోర్నకంబాల పంచాయితీ నాగలచెరువు గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల గురించి గ్రామస్తులకు వివరించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలతో తమ కుటుంబాలు ఎంతో లబ్ధి పొందాయని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకుంటామని గ్రామస్తులు ముక్తకంఠంతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో మేలు జరిగి ఉంటేనే జగనన్నను ఆశీర్వదించాలని, అలాగే ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబంతో ప్రతి ఇంటిలో మేలు జరిగి ఉంటేనే మా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కష్టకాలంలో ప్రతి ఇంటిని ఆదుకున్నామని, పండగొచ్చినా... కష్టం వచ్చినా తమ కుటుంబ సభ్యుల్లా నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని ఆదుకున్నామని హర్షిత్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, చెవిరెడ్డి కుటుంబం ఆదరణ ఇలాగే కొనసాగాలంటే వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ గౌతమి, ఉప సర్పంచ్ మురళీరెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పసల నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సోను, నకులయ్య, మదన్‌మోహన్‌రెడ్డి, చంద్రగిరి పట్టణ కన్వీనర్ పొర్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రరెడ్డి, ప్రవీణ్, సూరి, మదన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సీఎం జగన్ మాస్కులు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామానికి చెందిన చిన్నారులు వారి ముఖానికి పెట్టుకుని సీఎం వైఎస్ జగన్ మాస్కులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వెంట వారు నడుస్తూ సంక్షేమ జాబితాలను అందిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చిన్నారులతో కరచాలనం చేసి, సీఎం జగనన్న అందిస్తున్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుకలను సద్వినియోగం చేసుకుని, వృద్ధిలోకి రావాలని కోరారు.

స్విమ్స్‌లో ఇక నగదు రహిత వైద్య సేవలు

తిరుపతి తుడా: స్విమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీపద్మావతి జనరల్ ఆసుపత్రిలో మార్చి 1వ తేదీ నుంచి నగదు రహిత వైద్య సేవలను అందించనున్నట్లు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఆసుపత్రిలో మూడు దశాబ్దాలుగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను తక్కువ ఖర్చుతో నాణ్యంగా అందించామన్నారు. అనుబంధంగా ఇటీవల శ్రీపద్మావతి జనరల్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు సాధారణ ఫీజులను వసూలు చేస్తూ వచ్చామన్నారు. మరింత మంది రోగులకు ఉచితంగా వైద్యాన్ని అందించాలన్న సంకల్పంతో టీటీడీ బోర్డు సోమవారం ఆసుపత్రిపై కీలక నిర్ణయం తీసుకుందన్నారు.

నేడు మంగళంలో వై ఏపీ నీడ్స్ జగన్

తిరుపతి మంగళం: ఆంధ్ర రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే(ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంలో భాగంగా బుధవారం మంగళంలోని మంగళం, రణధీర్‌పురం, సప్తగిరి గ్రామ పంచాయతీల్లో కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 9గంటలకు మంగళం క్వార్టర్స్‌లో, 10.30 గంటలకు రణధీర్‌పురం గ్రామ పంచాయతీలో, మధ్యాహ్నం 12గంటలకు సప్తగిరి గ్రామ పంచాయతీలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాలను తుడా చైర్మన్, చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిర్వహించనున్నారు.

క్లుప్తంగా

అడుసుపల్లికి నీటి బోరు మంజూరు



తుడా నిధులతో అడుసుపల్లిలో వేస్తున్న బోరు

పాకాల: ఏళ్ల తరబడి సరైన నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న అడుసుపల్లి గ్రామస్తుల కల చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవతో నెరవేరింది. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో మోహిత్‌రెడ్డికి తమ పంచాయతీలో ఎదుర్కొంటున్న నీటి సమస్యను తెలిపినట్లు పేర్కొన్నారు. రూ.4 లక్షల వ్యయంతో బోరు, మోటారు, పైపు లైన్లకు తుడా నిధులు మంజూరు చేశారని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ గ్రామంలో ఎదుర్కొంటున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని వాపోయారు. ఎమ్మెల్యే, తుడా చైర్మన్‌ల సహకారంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. అడిగిన వెంటనే నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఇరంగారిపల్లి పంచాయతీలోని ముద్దలపల్లి, ఇరంగారిపల్లి గ్రామాల్లో కూడా నీటి బోర్లు వేయనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ



పిచ్చినాయుడుపల్లిలో ఎమ్మెల్యే వివాహ కానుకను అందజేస్తున్న నాయకులు

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపించిన ఎమ్మెల్యే వివాహ కానుకను మంగళవారం వధూవరులకు వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు. మండలంలోని పిచ్చినాయుడుపల్లి జగజ్జీవన్‌రావు కాలనీకి చెందిన పవన్, చంద్రావతి, అదే విధంగా తొండవాడ పంచాయతీ అరుణ కాలనీకు చెందిన పృథ్వీరాజ్, చంద్రికలకు వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పసల నాగరాజు, సర్పంచ్ భాస్కర్‌రెడ్డితో కలసి నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పంపించిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, మహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పంచాయతీ అధ్యక్షుడు సురేష్‌బాబు, ఉప సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నాయకులు శివ, మునిరజా, శబరీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమం



సీఎం వైఎస్ జగన్ మాస్కులు ధరించిన చిన్నారులతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు

- చెవిరెడ్డి ఆదరణ ఎన్నటికీ మరువలేం..
- గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి తెలిపిన మహిళలు

చంద్రగిరి: 'మా జగనన్న పాలనలో మా ఇంటికే సంక్షేమ పథకాలు తెచ్చి ఇచ్చారు, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆదరణ మేము ఎన్నటికీ మరచి పోము, మాకు ఇంటికే పెన్షన్లు తెచ్చి ఇస్తున్నారు, కరోనాలో చెవిరెడ్డి మా ప్రాణాలు కాపాడారు' అంటూ దోర్నకంబాల పంచాయితీ నాగలచెరువు గ్రామస్తులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలియజేశారు. చంద్రగిరి మండలం దోర్నకంబాల పంచాయితీ నాగలచెరువు గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల గురించి గ్రామస్తులకు వివరించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలతో తమ కుటుంబాలు ఎంతో లబ్ధి పొందాయని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకుంటామని గ్రామస్తులు ముక్తకంఠంతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో మేలు జరిగి ఉంటేనే జగనన్నను ఆశీర్వదించాలని, అలాగే ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబంతో ప్రతి ఇంటిలో మేలు జరిగి ఉంటేనే మా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కష్టకాలంలో ప్రతి ఇంటిని ఆదుకున్నామని, పండగొచ్చినా... కష్టం వచ్చినా తమ కుటుంబ సభ్యుల్లా నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని ఆదుకున్నామని హర్షిత్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, చెవిరెడ్డి కుటుంబం ఆదరణ ఇలాగే కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ గౌతమి, ఉప సర్పంచ్ మురళీరెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పసల నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సోను, నకులయ్య, మదన్‌మోహన్‌రెడ్డి, చంద్రగిరి పట్టణ కన్వీనర్ పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రరెడ్డి, ప్రవీణ్, సూరి, మదన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సీఎం జగన్ మాస్కులు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామానికి చెందిన చిన్నారులు వారి ముఖానికి పెట్టుకుని సీఎం వైఎస్ జగన్ మాస్కులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వెంట వారు నడుస్తూ సంక్షేమ జాబితాలను అందిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చిన్నారులతో కరచాలనం చేసి, సీఎం జగనన్న అందిస్తున్న అమ్మఒడి, జగనన్న గోరు ముద్ద, జగనన్న విద్యా కానుకలను సద్వినియోగం చేసుకుని, వృద్ధిలోకి రావాలని కోరారు.

జగనన్నే మళ్లీ రావాలి



మల్లంగుంటలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- మల్లంగుంటలో కొనసాగుతున్న చెవిరెడ్డి లక్ష్మి పాదయాత్ర

తిరుపతి రూరల్: జగనన్న సంక్షేమ పాలన మళ్లీ రావాలి.. అప్పుడే రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉంటారు... దీనికోసం చంద్రగిరి నుంచి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ముందు చూపుతో చేసిన అభివృద్ధి పనులతో చంద్రగిరి నియోజకవర్గ రూపురేఖలు మారాయని, చంద్రగిరి చరిత్రలో జగనన్న పాలన చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు. తిరుపతి రూరల్ మండలం మల్లంగుంటలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం రెండో రోజు మంగళవారం కూడా కొనసాగింది. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. తండ్రికి తగ్గ తనయునిగా జనం ముందుకు వచ్చిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. అనునిత్యం చంద్రగిరి ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని, కరోనా వంటి కష్టం వచ్చినా.. వరదలు వంటి విపత్తు వచ్చినా.. ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా.. నేనున్నాను అంటూ అండగా నిలిచారంటూ గుర్తు చేశారు. దీంతో పండుగలు వచ్చినా పర్వదినాలు వచ్చినా తన కుటుంబ సభ్యులకంటే ఎక్కువగా ప్రజలకు ఏదో ఒకరకంగా సాయం చేస్తూ ప్రతి ఇంటికీ ఓ పెద్ద దిక్కుగా నిలిచే మంచి మనస్సున్న వ్యక్తిగా అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

[illegible] ... W.P.No.6712/2018 ... [illegible]

షెడ్యూలు

[illegible]

ఇట్లు: కె.చక్రవర్తి, ఎమ్.ఫిల్‌లిస్, న్యాయవాదులు
డోర్‌నెం.20-7-48/డి/101, ఫ్లాట్‌నెం.302, థర్డ్‌ఫ్లోర్, ఓం అపార్ట్‌మెంట్, డి.బి.ఆర్.హాస్పిటల్ రోడ్, కొర్లగుంట, తిరుపతి. Mob: 9885655322, 8341585858

నేడు మంగళంలో వై ఏపీ నీడ్స్ జగన్

తిరుపతి మంగళం: ఆంధ్ర రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే(ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంలో భాగంగా బుధవారం మంగళంలోని మంగళం, రణధీర్‌పురం, సప్తగిరి గ్రామ పంచాయతీల్లో కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 9గంటలకు మంగళం క్వార్టర్స్‌లో, 10.30 గంటలకు రణధీర్‌పురం గ్రామ పంచాయతీలో, మధ్యాహ్నం 12గంటలకు సప్తగిరి గ్రామ పంచాయతీలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాలను తుడా చైర్మన్, చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిర్వహించనున్నారు.

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- రేపే వెంకన్న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
- మార్చి 8వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు



విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా ఆలయ గోపురం, పుష్కరిణి

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు టీటీడీ అధికారులు ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోజు ఉదయం, రాత్రి తొమ్మిది రోజుల పాటు స్వామివారు వివిధ వాహనాలపై భక్తులను దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు, ప్రత్యేక క్యూలైన్లను సైతం అధికారులు ఏర్పాటు చేశారు. అలంకార మండపం, నాలుగు మాడవీధులలో రంగవల్లులను తీర్చిదిద్దారు.

ఆకట్టుకుంటున్న విద్యుత్ కటౌట్లు

శ్రీకల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్వామి, అమ్మవారి చిత్రాలు, స్వామివారి దశావతారం, శంఖుచక్ర నామాల విద్యుత్ కటౌట్లు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మార్చి 8వ తేదీన ఉదయం నిర్వహించే చక్రస్నాన ఘట్టం కోసం శ్రీవారి పుష్కరిణిని సిద్ధం చేశారు. దేశ విదేశాల నుంచి తీసుకొచ్చిన వివిధ రకాల పుష్పాలను స్వామివారి ఆలయంలో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

వాహన సేవల వివరాలు

29వ తేదీన ఉదయం – ధ్వజారోహణం, రాత్రి పెద్ద శేష వాహనం, మార్చి 1వ తేదీన ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం, 2న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం, 3న ఉదయం కల్పవక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 4న ఉదయం పల్లకీ ఉత్సవం(మోహినీ అవతారం), రాత్రి – గరుడ వాహనం, 5న ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం స్వర్ణరథం, రాత్రి గజ వాహనం, 6న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 7న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 8న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ప్రతి రోజు ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించనున్నారు.



బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రవేశ మార్గంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు



శ్రీకల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ అధికారులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యుత్ కటౌట్లు

జాబ్ మేళాలో 65 మందికి ఉద్యోగాలు

తిరుపతి సిటీ: బాలాజీ కాలనీలోని ఎస్వీసీసీ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన జాబ్‌మేళాలో 117మంది అభ్యర్థులు పాల్గొనగా 65మంది ఉద్యోగాలు పొందారని ప్రిన్సిపల్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొన్న జాబ్ మేళాకు యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

జీవకోనకు మరో మణిహారం



సత్యనారాయణపురం హైస్కూల్ నుంచి జీవకోన జీవలింగేశ్వరస్వామి ఆలయం వరకు సెంట్రల్ లైట్స్‌తో నిర్మించిన 60 అడుగుల రోడ్డు




సత్యనారాయణపురం సర్కిల్ నుంచి తిరుమల బైపాస్‌రోడ్డులోని మున్సిపల్ పార్క్ వరకు నిర్మిస్తున్న 40 అడుగుల రోడ్డు

- రూ.5 కోట్లతో జీవకోన, సత్యనారాయణపురం రోడ్ల నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- భూమన అభినయ్‌రెడ్డి కృషి అభినందనీయమని కితాబు


తిరుపతి మంగళం : తిరుపతి నగరంలో కొత్తగా నిర్మించిన 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, శ్రీనివాస సేతు పై ఓవర్ బ్రిడ్జి, ప్రధాన కూడళ్ల సుందరీకరణ తిరుపతి నగరానికే మణిహారంలా నిలిచాయి. నగరంలోని ప్రతి కాలనీలోని వీధులను సైతం సీసీరోడ్లుగా మార్చేశారు. తిరుపతి నగర శివారు ప్రాంతమైన జీవకోనకు సత్యనారాయణపురం హైస్కూల్ నుంచి శ్రీజీవ లింగేశ్వరస్వామి ఆలయం వరకు రూ.3.50 కోట్లతో 60 అడుగుల డబుల్ రోడ్డు నిర్మించి సెంట్రల్ లైట్స్ ఏర్పాటు చేశారు. దీంతో జీవకోన కొత్త శోభను సంతరించుకుంది. దానికి తోడు సత్యనారాయణపురం నుంచి తిరుమల బైపాస్ రోడ్డులోని మున్సిపల్ పార్క్ వరకు రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న 40 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు జీవకోనకు మరో మణిహారం కానుంది. జీవకోనలో నిర్మిస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్లు, సీసీరోడ్ల రహదారులు జీవకోన రూపురేఖలే మార్చేస్తున్నాయి. అభివృద్ధిని చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతిని ఇంతగా అభివృద్ధి చేయడానికి కంకణబద్ధులై రాత్రింబవళ్లు శ్రమిస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డికి రుణపడి ఉంటామని జీవకోన ప్రజలు చెబుతున్నారు.

చాలా సంతోషంగా ఉంది



ఒకప్పుడు జీవకోనలో కాపురం ఉంటున్నామంటే స్లమ్ ఏరియా అని చులకనగా చూసేవారు. రాళ్లు తేలిన రోడ్లు, ఇళ్ల ముందు మురుగు కాలువలు దర్శనమిచ్చేవి. తిరుపతి ఎమ్మెల్యేగా భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్‌గా భూమన అభినయ్‌రెడ్డి వచ్చాక జీవకోన రూపురేఖలను మార్చేశారు. ఇంతలా అభివృద్ధికి కృషి చేస్తున్న భూమన అభినయ్‌రెడ్డికి రుణపడి ఉంటాం. – ఎస్.మునెమ్మ, అరుణోదయనగర్, జీవకోన

జీవకోనకు జీవం పోశారు...



అభివృద్ధికి నోచుకోక జీవం లేకుండా ఉన్న జీవకోనలో సీసీరోడ్లు, రోడ్లు ఏర్పాటుచేసి జీవం పోశారు. గతంలో రోడ్లు రాళ్లతో నిండి పనులకు వెళ్లాలంటే ఇబ్బంది పడేవాళ్లం. ఇప్పుడు భూమన అభినయ్‌రెడ్డి వల్ల రోడ్లు బాగుపడడంతోపాటు ట్రాఫిక్ సమస్య కూడా తగ్గింది. తిరుపతి నగర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డికి రుణపడి ఉంటాం. – వెంకటపతి, శివజ్యోతినగర్, జీవకోన

అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు

రామచంద్రాపురం: అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తున్నదని తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి మండలంలోని కొత్తకండ్రిగ, అనిచెరువు, టీటీ కండ్రిగ, కుప్పంబాదూరు గ్రామాల్లో మంగవారం పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ జాబితాను చేతబట్టుకుని ఇళ్ల ముందు నిలబడ్డ ధ్యానేష్‌రెడ్డికి మహిళలు మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం నాలుగేళ్లుగా అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, ఎంపీటీసీలు రాజేష్, మునీంద్ర యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణవేణమ్మ, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, చిట్టిబాబు నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు రమేష్‌రెడ్డి, చంద్రబాబు, శేషాద్రిరెడ్డి, యశ్వంత్, మురళి, భాస్కర్ రాయల్, సెంథిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి